సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way



## అలర్ట్ గా ఉండండి

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3లో

సంపుటి : 02 | సంచిక : 162 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 05 నవంబర్ 2025 | పేజీలు : 04

# గానుగపహాడ్ బ్రిడ్జిని పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా:** రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గానుగపహాడ్ వాగు వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణం నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "చీటకొడూరు వాగు వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి. గానుగపహాడ్ గ్రామ ప్రజలు రాకపోకలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు, వృద్ధులు, రైతులు ప్రమాదానికి గురవుతున్నారు. అందువల్ల ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి " అని పేర్కొన్నారు. అదేవిధంగా 3న కలెక్టర్ కార్యాలయం వద్ద వంతెన నిర్మాణం పూర్తి చేయాలంటూ ధర్నా చేసిన గ్రామస్థులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు తమ హక్కుల కోసం పోరాడటం తప్పు కాదని, అది అప్రజాస్వామిక చర్య అని వ్యాఖ్యానించారు. "వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అడగడం తప్పా? ప్రజలు తమ సమస్యలను తెలియజేయడం ప్రజాస్వామ్యంలో భాగం. వెంటనే వంతెన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను," అని డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం..

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** నవంబర్ 2026వరకు ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణాలను పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రెటెడ్ డివిజనల్ ఆఫిస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణ పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పరిపాలన, వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2026నాటికీ నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. భవనాలు నిర్మించడమే కాదు అన్ని వసతులతో కూడిన సౌకర్యలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 100పడకల అస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది, ఇతర అవసరలకు సంబంధించిన జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అస్పత్రి నిర్మాణం పూర్తి అయ్యే నాటికీ అన్ని వసతులు, సౌకర్యాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యువజనోత్సవాలు


- కళా నైపుణ్యాల ప్రదర్శనకు చక్కటి వేదిక
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా యువజన ఉత్సవాలను స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత సాంస్కృతిక కళా రంగాలలోని అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. దీని వలన భవిష్యత్తులో ప్రతి చోట ఉద్యోగ అవకాశాలలోనూ సాఫ్ట్వేర్ రంగంలోనూ వీరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలోను ప్రత్యేక అంశంగా వీటిని తీసుకుంటారని విద్యార్థులు యువత గమనించాలన్నారు. ప్రతి అంశంలోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించినారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లా తరపున రాష్ట్ర స్థాయి లోనూ జాతీయస్థాయి లోనూ ప్రతిభ కనబరచాలన్నారు. ఇటువంటి పోటీలను యువత ఉపయోగించుకొని జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరాములు, జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్, యువత పాల్గొన్నారు.








# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా :**

ఇటీవల మెంథా తుఫాన్ తో నష్టపోయిన రైతుల పంటను అంచనావేసి నష్టపరిహారం చెల్లించాలని, షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని సమగ్రంగా సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీధర్ అందజేశారు. సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వరి ఎకరాకు 50 వేలు, పత్తికి 70 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, పెండ్లి భాస్కర్, తోటరాజు, కరీం, పెద్దాపురం, సమ్మయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపు ఎవరూ ఆపలేరు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అనివార్యమని, అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరనీ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ వినాయక నగర్ లో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తో కలిసి ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలను కలిసి, కాంగ్రెస్ పార్టీ గెలుపు జూబ్లీహిల్స్ కు అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం మాత్రం నెలల వ్యవధిలోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సుమారు రూ. 140 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సార్ల లింగం, చింతల రమేష్, ఉప్పల వంశీకృష్ణ, ఎలిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# సీసీఐ పత్తి కొనుగోళ్లలో ఆంక్షలు తొలగించాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో

చేర్యాల, మన చౌరాస్తా : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేసే ఆంక్షలను వెంటనే తొలగించి పత్తి కొనుగోళ్లు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ శివారులో గల మహేశ్వరి కాటన్ ఇండస్ట్రీస్ లోని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించడం జరిగింది. అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ రైతుల పత్తిని కొనుగోలు చేయడంలో అలసత్వం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, ఇర్రి ధర్మారెడ్డి, దొండకాయల సంపత్, అమరగోండ మల్లయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా బ్రహ్మచారి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్గా పాలకుర్తి మండలానికి చెందిన కాసోజు బ్రహ్మచారి నియమితులయ్యారు. ఈ బాధ్యతలను ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నకి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ వల్లబోయిన అశోక్ ముదిరాజ్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్, నార్త్ కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ గౌడ్ కు పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఉరేసుకొని యువకుడి మృతి

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండలంలోని కుందారం గ్రామంలో ఓ యువకుడు అనారోగ్య కారణాలతో ఉరేసుకొని మృతి చెందాడు. మృతుడు పలమాకుల శ్రీకాంత్ (26)గా పోలీసులు గుర్తించారు. మృతుడి తల్లి రేణుక ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.



# పంటల నష్టం సర్వే చేయండి

- దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, మన చౌరాస్తా :** భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అలర్ట్ గా ఉండండి : కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పోలీస్, రెవెన్యూ, మార్కెటింగ్, సివిల్ సప్లై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలను జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్రాల్లో కొనుగోలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు

**జనగామ:** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. కొనుగోలు పైన వ్యవసాయ, మార్కెటింగ్, జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం తో కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో మంగళవారం రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా ఫైర్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, సిసిఐ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోయిన బ్రిడ్జిలను నిర్మించాలి

**జనగామ, మన చౌరాస్తా :** కూలిపోయిన బ్రిడ్జిలు వెంటనే నిర్మాణం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ డిమాండ్ చేశారు. చిటకోడూర్, గానుగుపహాడ్ బ్రిడ్జిలు పూర్తిస్థాయిలో ధ్వంసమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రెండు సంవత్సరాల నుండి బ్రిడ్జిల నిర్మాణం జరగాలని ప్రజలు, బ్రిడ్జి సాధన సమితి సభ్యులు ఎంత పోరాటం చేస్తున్నా కనీసం ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.





# వ్యవసాయ మార్కెట్ పరిశీలిన

**కొడకండ్ల, మన చౌరాస్తా :** ఇటీవల కుర్షిన వర్షాల ప్రభావంతో జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ బురదమయంగా మారి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యార్డ్ గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం లోడింగ్ కోసం లారీలు పెద్ద సంఖ్యలో రావడంతో మార్కెట్ మొత్తం గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలు కష్టసాధ్యమయ్యాయి.ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ నల్ల అండ్ మార్కెట్ యార్డ్ను సందర్శించి, పరిశీలించారు. వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండడం వలన ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ధాన్యం కొనుగోలు నిర్వాహకులు. రైతులు చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.చైర్పర్సన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్లో నీటి నిల్వ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని వెంటనే యాభై ట్రాక్టర్ల మొరం తో బురద గుంటల్లో పోసి రైతులకు సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మార్కెట్ యార్డులో సౌకర్యాలకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో డైరెక్టర్ లు వలబోజు రమేష్, దేశగాని నాగరాజు గౌడ్, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు అన్నపూర్ణ భారతి తదితరులు పాల్గొన్నారు.




# నష్టం వివరాలు త్వరగా ఇవ్వండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మన చౌరాస్తా :** వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై



వివరాల నమోదు పురోగతి, పునరుద్ధరణ కు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు. పునరుద్ధరణకు తాత్కాలిక, శాశ్వత మరమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పించుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్ధక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడిరచారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడిరచారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన ఇఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడిరచారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.

